RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

**మంచిమాట**

అందరినీ అన్ని వేళలా
సంతృప్తి పరచాలనుకుంటే
ఓటమి ఖాయం.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 252
గురువారం, ఆగస్టు 27, 2026, పేజీలు - 4 వెల : 2/-

## నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ ఫోన్..
# అన్ని రకాల సాయం అందిస్తామని హామీ..



**న్యూఢిల్లీ:** భారత్ కు పొరుగు దేశమైన నేపాల్ లో ఆకస్మిక వరదలు భారీ విధ్వంసం సృష్టించాయి. టిబెట్ సరిహద్దు వెంబడి ఉన్న రసువా, ధాడింగ్, నువాకోట్ జిల్లాల గుండా ప్రవహించే భోటే కోశీ నదిలో వరద ఉప్పొంగింది. ఈ ప్రమాదంలో 100 మందికి పైగా భారతీయులతో సహా వందలాది మంది పర్యాటకులు గల్లంతయ్యారు. అలాగే అనేక గ్రామాలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులు ధ్వంసం అయ్యాయి.వరదల్లో చిక్కుకుని దాదాపు 46 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బాధితుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం అత్యవసర హెల్ప్ లైన్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు నేపాల్ సైన్యం హెలికాప్టర్లతో సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ఇక ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్ కు అండగా నిలుస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఈ మేరకు నేపాల్ ప్రధాని బాలెన్ షాతో ప్రధాని మోదీ ఫోన్ లో మాట్లాడారు. నేపాల్ లో ఆకస్మికంగా సంభవించిన ఈ విషాద ఘటనపై ప్రజలకు మోదీ సంతాపం తెలిపారు. అలాగే మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. ఈ కష్టకాలంలో నేపాల్ కు అవసరమైన మానవతా సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విషయాలను ప్రధాని మోదీ తన అధికారిక ఎక్స్ మాధ్యమంలో వేదికగా ప్రకటించారు.అలాగే నేపాల్ అధికారులతో భారతీయ బృందాలు సమన్వయం చేస్తున్నాయని ప్రధాని మోదీ వెల్లడించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానాల ద్వారా తగిన సాయం అందించేందుకు భారత్ ఏర్పాట్లు చేస్తోందని అన్నారు. అత్యవసర చికిత్సకు అవసరమయ్యే మందులు, రేషన్, ఇతర సరుకులు అందించాలని నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. మరోవైపు నేపాల్ లో గల్లంతైన భారతీయులకు, వారి కుటుంబాలకు సాయం అందించేందుకు నేపాల్ లోని భారతీయ రాయబార ప్రకటించింది.

## ఒలింపిక్స్- 2026కు
# సిద్ధమవుతున్న తెలంగాణ
## : సీఎం రేవంత్



**హైదరాబాద్, ఆగస్టు 26:** ఒలింపిక్స్-2026కు తెలంగాణ సిద్ధమవుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ ఒలింపిక్స్‌కు అథ్లెట్లను సిద్ధం చేయడమే లక్ష్యమని అన్నారు. ప్రపంచ స్థాయి క్రీడా ప్రతిభకు తెలంగాణ వేదిక అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ -ఖచీూఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తెలంగాణ క్రీడాకారులకు ప్రపంచస్థాయి శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్‌పై భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు వివరించారు. కొరియా స్పోర్ట్స్ ఎక్సలెన్స్‌ను తెలంగాణకు తెస్తామన్నారు. యువ క్రీడాకారులకు కొత్త అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## వేటు పడితే.. కొండా సురేఖ తన
# పదవికి రాజీనామా చేస్తారా?



**వరంగల్, ఆగస్టు26 :** తెలంగాణ మంత్రి కొండా సురేఖపై కొన్ని రోజులుగా రాజకీయ వర్గాల్లో సీరియస్‌గా చర్చలు సాగుతున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం ఆమెపై వేటు వేయడానికి సర్వం సిద్ధం చేసిందని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఇదే నిజమైతే.. ఆమె తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. అయితే కొండా సురేఖ ప్రస్తుతం దేనిపైనా స్పందించకుండా మౌనం వహిస్తున్నారని తెలుస్తోంది. నిన్నటి (మంగళవారం) నుంచి ఆమె హనుమకొండ రామ్‌నగర్‌లోని తన నివాసంలో ఒంటరిగా ఉన్నారని సమాచారం. ఎవరినీ కలిసేందుకు అపాయింట్‌మెంట్లు కూడా ఇవ్వడంలేదు.అధిష్ఠానం నిర్ణయం తర్వాతే స్పందన సురేఖపై వేటు వేయాలని క్రమశిక్షణ కమిటీ ఇప్పటికే రిపోర్ట్ ఇచ్చింది. కానీ పార్టీ అధిష్ఠానం ఇంకా ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించలేదు. వేటు విషయంపై క్లారిటీ వచ్చాకే స్పందించాలని సురేఖ భావిస్తున్నారని తెలుస్తోంది. అందుకే ప్రస్తుతానికి మౌనదీక్ష చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ వేటు వేస్తే ఆమె తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని విశ్లేషకులు చెబుతున్నారు. ఎన్ని వార్తలు వచ్చినా కొండా దంపతులు మాత్రం స్పందించడం లేదు.. ఖండించడమూ లేదు. దీంతో వీరి వ్యూహం ఏంటో ఎవరికీ అంతుచిక్కకుండా ఉంది.ఇటీవల కొండా సురేఖ కుమార్తె సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

# బేషరతుగా తొలగించకుంటే
# ఇక హరీష్ హెచ్చరిక..!!



**హైదరాబాద్, ఆగస్టు 26:** మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక చేసారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ లేదని విమర్శించారు. ప్రభుత్వం మెడలు వంచి బాధితు లకు న్యాయం చేసే బాధ్యత తమపై ఉందని చెప్పారు. బాధితులకు న్యాయం చేయకుంటే తాము పోరాటానికి సిద్దమని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సెక్షన్ 22ఏను తొలగింపజేస్తామని స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ జాబితాలోని భూములన్నీ తొలగించకుంటే సెక్రటేరియట్ ముట్టడిస్తామని హరీష్ హెచ్చరించారు.బీఆర్ఎస్ మాజీ నేత హరీష్ కీలక వ్యా ఖ్యలు చేసారు. సెక్షన్ 22ఏ బాధితుల సమావేశంలో వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సెక్షన్ 22ఏ తీసుకొచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో ప్రజ లు కేంద్రంగా పరిపాలన కొనసాగిందని తెలిపారు. అదే రేవంత్ పాలనలో భూములు కేంద్రంగా పరిపాలన కొనసాగుతోందని విమర్శించారు. ప్రజలకు ఏం కావాలో ఆలోచించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు, 24 గంటల కరెంటు అందించారని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని కేసీఆర్ తపన పడ్డారని చెప్పారు. కేసీఆర్ హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచారని అన్నా రు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చారని తెలి పారు. దేశానికే తెలంగాణను అన్నపూర్ణగా మార్చారని పేర్కొ న్నా రు.సెక్రటేరియట్ ముట్టడి హెచ్చరికరాష్ట్రవ్యాప్తంగా కోటి ఎకరాలను సెక్షన్ 22ఏ జాబితాలో చేర్చారని హరీశ్‌రావు తెలి పారు. ఒక్క హైదరాబాద్‌లోనే లక్షలాది ఆస్తులను ఈ జాబితాలో పెట్టారని పేర్కొన్నారు. కాలనీలకు కాలనీలు 22ఏ జాబితాలోకి వెళ్లాయని అన్నారు. రాత్రికి రాత్రి భూములన్నీ నిషేధిత జాబితాలో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు గుండెమీద చెయ్యేసుకుని ప్రశాంతంగా నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడు హైడ్రా వస్తదో.. ఎప్పుడు సెక్షన్ బతుకుతున్నారని తెలిపారు.

# కొండా సురేఖ వివాదం వేళ..
## భట్టి విక్రమార్కతో కొండా మురళి



**హైదరాబాద్, ఆగస్టు 26:** కాంగ్రెస్‌లో కొండా సురేఖ వ్యవహారం ఉత్కంఠ రేపుతున్న సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమావేశం కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అయితే తన కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని కొండా మురళి స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, పార్టీని వీడే ప్రసక్తే లేదన్నారు. క్రమశిక్షణ కమిటీ నిర్ణయం వెలువడే వరకు ఈ అంశంపై తాను మాట్లాడబోనని తెలిపారు.భట్టి విక్రమార్కతో కొండా మురళి, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి భేటీతెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కొండా సుస్మిత వ్యాఖ్యలు, మంత్రి కొండా సురేఖ వ్యవహారం తీవ్ర దుమారం రేపుతున్నవేళ మరో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కాంగ్రెస్ నేత, కొండా సురేఖ భర్త కొండా మురళి.. హైదరాబాద్ ప్రజాభవన్‌లో సమావేశం కావడం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అయితే ఈ భేటీకి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా హాజరు కావడం రాజకీయ వర్గాల్లో మరింత చర్చకు దారి తీసింది. అదే సమయంలో అక్కడికి వచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొనడంతో కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు రసవత్తరంగా మారాయి.మంత్రి కొండా సురేఖ,నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

## ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం
# ప్రత్యేక కార్యాచరణ



**హైదరాబాద్, ఆగస్టు 26:** తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగుకు భారీ ప్రోత్సాహం కోసం ప్రత్యేక కార్యాచరణకు ప్రభుత్వం శ్రీకారం చుడుతోందని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. వరి పంటకు లాభదాయక ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ విస్తరణపై ప్రభుత్వం ఫోకస్ పెట్టిందన్నారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సూర్యాపేటలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌పామ్ హబ్ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ఆసక్తి కనబరుస్తోందని చెప్పారు. కోదాడ - హుజూర్‌నగర్ నుంచే ఆయిల్‌పామ్ విస్తరణ ప్రారంభించాలని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. సూర్యాపేట - ఖమ్మం -కొత్తగూడెం జిల్లాలతో భారీ ఆయిల్‌పామ్ కారిడార్‌కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.రైతుకు ఆదాయం.. సాగునీటికి పొదుపు.. రాష్ట్రానికి పరిశ్రమే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రైతును వరి నుంచి మళ్లించాలంటే మెరుగైన ఆదాయం, మార్కెట్ భరోసా ఉండాలని అన్నారు. ఫార్మ్ టు ఇండస్ట్రీ విధానంలో ఆయిల్‌పామ్ సాగు - ప్రాసెసింగ్‌కు ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. సబ్బులు, పామ్ ఆధారిత వినియోగ వస్తువుల తయారీకి భవిష్యత్‌లో అవకాశం ఉందన్నారు. తెలంగాణలో ప్రస్తుతం 3.12 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతుందని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 65,691 మంది రైతులు ఆయిల్‌పామ్ సాగులో భాగస్వామ్యం అయ్యారని మంత్రి ఉత్తమ్ అన్నారు. ఆయిల్‌పామ్ విస్తరణకు ఇప్పటివరకు రూ.515.84 కోట్ల వ్యయం అయిందని వివరించారు. 2023 డిసెంబర్ తర్వాత కొత్తగా 1.29 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతోందని స్పష్టం చేశారు. 2026 - 27లో మరో 21,230 ఎకరాలకు ఆయిల్‌పామ్ విస్తరణ చేస్తామన్నారు. సూర్యాపేటలో ప్రస్తుతం 5,753 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు అవుతోందని వివరించారు.ఆయిల్‌పామ్ ఉందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

# జగన్ కు రాఖీ కట్టిన మహిళా నేతలు..!
## వైసీపీ కార్యాలయంలో రక్షాబంధన్..!



**గుంటూరు జిల్లా :** తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాల యంలో ఇవాళ రాఖీ పౌర్ణమి సంబరాలు జరిగాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా పార్టీ అధినేత వైయస్ జగన్ కు పలువురు మహిళా నాయకులు రాఖీలు కట్టారు. వివిధ ప్రాంతాలు నుంచి తరలివచ్చిన మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు జగన్ కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో పార్టీ కార్యాలయంలోసందడి నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా తరలివచ్చిన పార్టీ మహిళా నేతలు ఈ సందర్భంగా వైయస్ జగన్‌కు రాఖీలు కట్టి స్వీట్లు కూడా తినిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలు, ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి సందర్భంగా వైయస్ జగన్‌ను కలిసి రాఖీ కట్టడం ఆనందంగా ఉందని మహిళా నాయకులు పేర్కొన్నారు. అలాగే తనకు ఆప్యాయంగా రాఖీలు కట్టిన మహిళలకు జగన్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కాసేపు ఆత్మీయంగా మాట్లాడి, కుటుంబ సభ్యుల క్షేమ సమాచారాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రంలోని ప్రతి అక్కాచెల్లెమ్మ ఆనందంగా, సురక్షితంగా ఉండాలని, వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని జగన్ ఈ సందర్భంగా ఆకాంక్షి ంచారు. రాఖీ పౌర్ణమి ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మహిళా నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి పార్టీ నాయకులకు రాఖీలు కట్టడం కనిపించింది. రాఖీ పౌర్ణమి నేపథ్యంలో నిత్యం చేసే రాజకీయాలు పక్కనబెట్టి వైఎస్సార్సీపీ నేతలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకోవడం విశేషం.

# అమెరికా వీసా ఇంటర్వ్యూలకు బ్రేక్..
## ట్రంప్ సర్కార్ సంచలన నిర్ణయం..



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం వలస విధానాలను మరింత కఠినతరం చేస్తోం ది. ఇందులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా అమె రికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో ఇమ్మిగ్రెంట్ వీసా ఇంటర్వ్యూలను తాత్కాలి కంగా నిలిపివేయడం లేదా రీషెడ్యూల్ చేయడం ప్రారంభించింది. ఇప్పటికే ఇంటర్వ్యూ తేదీలు పొందిన కొందరు దరఖాస్తుదారులకు కూడా వారి అపాయింట్‌మెంట్లు మారుస్తున్నట్లు సమా చారం అందింది అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లలో పనిచే స్తున్న కాన్సులర్ అధికారులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వీసా దరఖా స్తుదారులను మరింత సమగ్రంగా, ఒకే విధమైన ప్రమాణాలతో పరిశీలించేందుకు ఈ శిక్షణ ఇస్తున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు. ముఖ్యంగా అమెరికాలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ ప్రయోజనాలపై ఆధారపడే అవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించడంపై కొత్త శిక్షణలో దృష్టి పెట్టనున్నారు ఇప్పటికే వీసా ఇంటర్వ్యూలకు అపాయింట్‌మెంట్ తీసుకున్న కొంతమంది దరఖాస్తుదారులకు వారి ఇంటర్వ్యూలు రద్దు లేదా రీషెడ్యూల్ అందుతున్నాయి.

# 22 ఏ ఉచ్చులో అమీన్‌పూర్.. సర్కారు తీరుపై భగ్గుమన్న బాధితులు!

**ఈ నెల 29న నవ్య సర్కిల్ వద్ద మహా ధర్నా: మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి**

**- కలెక్టరేట్ ముట్టడికి సిద్ధం.. అమీన్‌పూర్‌కు తరలిరావాలని కాలనీవాసులకు పిలుపు**





**అమీన్‌పూర్ ఆగస్టు 26: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలో ఎలాంటి ముందస్తు నోటీసులు, క్షేత్రస్థాయి విచారణ లేకుండా 22 ఏ (నిషేధిత ఆస్తుల జాబితా) పేరుతో ప్రజల ఆస్తుల రిజిస్ట్రేషన్లను నిలిపివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి స్పష్టం చేశారు. ఈ అంశంపై శనివారం అమీన్‌పూర్‌లో మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ:"అమీన్‌పూర్ పరిధిలో దాదాపు 150కి పైగా సర్వే నంబర్లను అక్రమంగా 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చారు. 20-30 ఏళ్ల క్రితమే హెచ్ఎండీఏ అనుమతులు పొంది, లేఅవుట్‌లుగా మారి, వేలాది మంది ఇళ్లు కట్టుకుని జీవిస్తున్న భూములను కూడా నిషేధిత జాబితాలో చేర్చడం దుర్మార్గం. ఉదాహరణకు సర్వే నంబర్ 157 (చక్రపురి కాలనీ)లో 12 ఎకరాల విస్తీర్ణంలో కేవలం 2 ఎకరాల్లో ఇద్దరు రైతుల మధ్య తగాదా ఉంటే, ఆ మొత్తం 12 ఎకరాలకు పైగా స్థలాన్ని నిషేధిత జాబితాలో చేర్చి సాధారణ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారు. ప్రభుత్వం దిగివచ్చి 22 ఏ నుంచి ఈ సర్వే నంబర్లను తొలగించే వరకు ఉద్యమం ఆగదు. ఈ నెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు అమీన్‌పూర్‌లోని నవ్య సర్కిల్ (గ్రీన్ ఫీల్డ్స్ సర్కిల్) వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నాం. బాధితులు, కాలనీవాసులు ప్రతి ఒక్కరూ తమ ప్లాట్ నంబర్లు, కాలనీ వివరాలతో తరలివచ్చి శాంతియుత ఉద్యమంలో పాల్గొని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాలి" అని పిలుపునిచ్చారు. 20 ఏళ్లుగా ఉంటున్నాం.. పిల్లల పెళ్లిళ్లకు, అత్యవసరాలకు ఆస్తులు అమ్ముకోలేకపోతున్నా ం: కాలనీవాసులు కేఎస్సార్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధి ఆవంచ శ్రీనివాసరావు మాట్లాడుతూ:"2003లో ఏర్పడిన మా కేఎస్సార్ కాలనీలో 2005 నుండి ఇళ్లు కట్టుకుని 21 ఏళ్లుగా నివాసముంటున్నాం. ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఎల్ఐసీ వంటి సంస్థల ద్వారా బ్యాంక్ రుణాలు పొంది ఇళ్లు నిర్మించుకున్నాం. అలాంటి కాలనీలను ఇప్పుడు హఠాత్తుగా 22 ఏ పరిధిలోకి తీసుకురావడం వల్ల ప్రస్తుతం 8 రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. పిల్లల పెళ్లిళ్లు, వైద్య ఖర్చుల కోసం ప్లాట్లు అమ్ముకుందామనుకుంటే రిజిస్ట్రేషన్లు కాక, కొనుగోలుదారులు డబ్బులు వెనక్కి అడుగుతుండడంతో తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి క్లియర్ గా ఉన్న లేఅవుట్లను 22 ఏ నుండి మినహాయించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా భయాలు.. 22 ఏ కక్షసాధింపులు ఆపాలి: బీఆర్ఎస్ నేతలు సమావేశంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్లు, మాజీ కో ఆప్షన్ మెంబర్స్ మాట్లాడుతూ: హైడ్రా పేరిట ఒకవైపు, 22 ఏ పేరిట మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. గతంలో ఇక్రిశాట్ కాలనీ వంటి ఎన్నో లేఅవుట్లలో ఉన్న సమస్యలను కోర్టులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకున్నాం. నేడు రెవెన్యూ అధికారులను అడిగితే పైనుంచి వచ్చిన ఆదేశాలంటూ చేతులెత్తేస్తున్నారు. శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు నాయకత్వంలో ఈ అన్యాయంపై అమీన్‌పూర్ నుంచి కలెక్టరేట్, అవసరమైతే సచివాలయం వరకు పోరాటం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు: మాజీ కౌన్సిలర్లు కృష్ణ , ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, బిజిలి రాజు, కో-ఆప్షన్ సభ్యులు, తలారి రాములు, యూనుస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల ప్రతాప్ రెడ్డి, నర్సింగ్ రావు, వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలంపల్లిలో పెద్ద చెరువు మత్తడి వద్ద చెట్ల తొలగింపు



**చేగుంట ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలంలోని పొలంపల్లి గ్రామలో పెద్ద చెరువు మత్తడి పోచమ్మ వద్ద అలుగు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో భానుచందర్ సహకారంతో అలుగు వద్ద అడ్డంగా ఉన్న చెట్లను తొలగించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తన గ్రామ ప్రజలు, రైతుల భద్రత కోసమే చెరువులు, కుంటలను కాపాడాలని అన్నారు. చెరువులను ఆక్రమిస్తే, చెట్లను నరికితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామంలోని చెరువులు, కుంటలను నెలకు రెండుసార్లు అయినా ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలని కోరారు.

# చేగుంటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీ



**చేగుంట, ఆగస్టు 26 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోపవిత్ర మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా చేగుంట పట్టణంలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చేగుంట ఏఎంసీ డైరెక్టర్ మహమ్మద్ మొజామిల్ పాల్గొన్నారు. ఈ ర్యాలీతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. ర్యాలీలో చిన్నారులు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, సోదరభావం, ప్రేమ, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను ప్రజలకు చాటుతూ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సల్మాన్, మస్జీద్ సదర్ మహమ్మద్ షకీల్, నాయబ్ సదర్ మహమ్మద్ రహీముద్దీన్, కమిటీ సభ్యులు షేక్ గౌస్, మహమ్మద్ జలీల్, మహమ్మద్ ఆరిఫ్, మస్జీద్ ఇమామ్ అన్వర్ ఉల్ హాక్, అజీమ్, మొజామ్మిల్ పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక పటాన్‌చెరు

**- ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు**

**- ర్యాలీలో శీతల పానీయాలు పంపిణీ చేసిన జీఎంఆర్ బ్రదర్స్**





**పటాన్‌చెరు, ఆగస్టు 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
భిన్నత్వంలో ఏకత్వానికి పటాన్‌చెరు నియోజకవర్గం అసలైన ప్రతీక అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి అన్నారు. జష్నే ఈద్ మిలాద్-ఉన్-నబీ సందర్భంగా బుధవారం పటాన్‌చెరు పట్టణంలో ముస్లిం యువత చేపట్టిన భారీ ర్యాలీకి స్థానిక మహాత్మా గాంధీ పార్క్ వద్ద గూడెం మధుసూదన్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శీతల పానీయాలు, తాగునీరు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని, ప్రతి ఒక్కరూ పరమత సహనం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కులమతాలకు అతీతంగా సొంత నిధులతో అన్ని వర్గాల ప్రార్థనా మందిరాల నిర్మాణానికి కృషి చేస్తూ సామరస్యానికి పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు వెంకటేష్, షకీల్, సోహైల్, దస్తగిరి, సలీం మరియు జీఎంఆర్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్మార్ట్ ఫోన్ సైబర్ సెక్యూరిటీపై పరిశోధనకు పీహెచ్.డీ.

**పటాన్‌చెరు, ఆగస్టు 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ లోని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి కోక విజయ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'స్మార్ట్ ఫోన్లలో ఇన్‌స్టాలేషన్ అనంతర సైబర్ దాడులను గుర్తించి, వాటి ప్రభావాన్ని తగ్గించే అనుకూల వ్యవస్థ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. కిరీట్ ముప్పవరం బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సిద్ధాంత వ్యాసం, అప్లికేషన్ ఇన్‌స్టాలేషన్ తరువాత తలెత్తే కొత్త ముప్పుల నుంచి ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తుందని తెలియజేశారు. ఈ పరిశోధన, నకిలీ అప్లికేషన్లు, మ్యాన్-ఇన్-ది-డిస్క్ దాడులు, రీప్యాకేజింగ్, ప్రివిలేజ్ ఎస్కలేషన్, యూఐ స్వాఫింగ్ వంటి ముప్పులను నిజ సమయంలో గుర్తించడానికి, ప్రవర్తనా పర్యవేక్షణ, మెషిల్ లెర్నింగ్, రిస్క్-ఆధారిత ప్రతిస్పందన యంత్రాంగాలను మిళితం చేసే ఒక అనుకూల భద్రతా ఫ్రేమ్ వర్కును అభివృద్ధి చేసిందన్నారు. ప్రతిపాదిత పద్ధతులు నకిలీ-యాప్ గుర్తింపులో 95.83 శాతం ఖచ్చితత్వాన్ని, దాడి గుర్తింపులో 97.33 శాతం ఖచ్చితత్వాన్ని సాధించగా, డైనమిక్ సెక్యూరిటీ అసెస్ మెంట్ ఫ్రేమ్ వర్కు 94.7 శాతం గుర్తింపు ఖచ్చితత్వాన్ని నమోదు చేసి, ఇన్‌స్టాలేషన్ తరువాత జరిగే విజయవంతమైన దాడులను గణనీయంగా తగ్గించినట్టు వివరించారు. ఈ పరిశోధనను బెంచ్ మార్క్ డేటాసెట్లను ఉపయోగించి ధృవీకరించారని, ఇది కనిష్ట వనరుల వినియోగంతో మెరుగైన దాడి నివారణను ప్రదర్శించి, వనరుల కొరత ఉన్న స్మార్ట్ ఫోన్లలో ఆచరణాత్మక వినియోగానికి దాని సామర్థ్యాన్ని ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. డాక్టర్ విజయ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర ఎస్.మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# పాశమైలారం లో ఘనంగా త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

**పటాన్‌చెరు , ఆగస్టు 26: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని పాశమైలారం శ్రీశ్రీ శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రతిష్ఠాపన మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ మహోత్సవాల్లో భాగంగా బుధవారం మొదటి రోజు కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ నెల 26 నుంచి 28వ తేదీ వరకు కొనసాగనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు భక్తులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తొలిరోజు ఉదయం 8 గంటల నుంచి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహోత్సవాల్లో భాగంగా గురువారం ఆగస్టు 27 ఉదయం 8 గంటల నుండి రెండో రోజు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఆవాహిత దేవతా పూజలు, మండప పూజలు, వివిధ హోమ కార్యక్రమాలతో పాటు అమ్మవారి ప్రతిష్ఠాపనకు సంబంధించిన ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఆగస్టు 28న శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మూడో రోజు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా బ్రాహ్మణోత్తములు నిర్ణయించిన సుముహూర్తము ఉదయం 8 గంటల 13 నిమిషములకు శ్రీ త్రిశక్తి దుర్గాభవాని దేవి ప్రాణ ప్రతిష్ఠ జరుగుతుందని ప్రతిష్టాపనకు సంబంధించిన ప్రధాన పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



# శ్రీనివాస్ నగర్ కాలనీ బోనాల ఉత్సవాలకు మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ఆహ్వానం





**రామచంద్రపురం, ఆగస్టు 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

శ్రీనివాస్ నగర్ కాలనీలో ఈ నెల 30వ తేదీ ఆదివారం రోజున నిర్వహించనున్న ఐదువళ్ల పోచమ్మ శ్రావణ మాస బోనాల పండుగ మహోత్సవానికి రావాల్సిందిగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలను నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వి. ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ముఖ్య నేతలను కలిసి బోనాల పండుగ విశేషాలను వివరించారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, మూడు డివిజన్ల మాజీ అధ్యక్షుడు పరమేష్, టీఆర్ఎస్వీ జిల్లా మాజీ కో-ఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్, గణసేన వెంకటరెడ్డి, మహేందర్ రెడ్డి, పుట్నాల సత్యనారాయణ, తొంట కన్నయ్య, ఆలూరి కార్తీక్, ఆలూరి సూర్య, రాములు యాదవ్, జ్ఞానేశ్వర్ గౌడ్, జనుముల బాలరాజ్, కోమటి మనోహర్, కొత్తకాపు రాజిరెడ్డి, బల్లా నర్సింగరావు తదితర డివిజన్ ముఖ్య నాయకులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబీ వేడుకల్లో పాల్గొన్న తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్

**రామచంద్రాపురం, ఆగస్టు 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం 112 డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామచంద్రాపురం మీట్ మార్కెట్ వద్ద ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన మిలాద్-ఉన్-నబీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రామచంద్రాపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, అక్కడ నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూరుగడ్డ పుష్ప నగేష్ మాట్లాడుతూ.. ముస్లిం సోదర సోదరీమణులందరికీ మిలాద్-ఉన్-నబీ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి, కరుణ, సమగ్రత, సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, మత సామరస్యం మరింతగా పరిఢవిల్లాలని, పేదలకు సాయం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పండుగలు జరుపుకోవడం రామచంద్రాపురం ప్రత్యేకత అని కొనియాడారు. అనంతరం స్థానికులతో కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముస్లిం పెద్దలు, యువకులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# అభిలాష వొకేషనల్ సెంటర్‌లో డైనింగ్ ఏరియా షెడ్ ప్రారంభం

**- ప్రత్యేక అవసరాలున్న పిల్లల అభివృద్ధికి సమాజం అండగా నిలవాలి: మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి**





**రామచంద్రపురం, ఆగస్టు 26:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం మండల పరిధిలోని బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వొకేషనల్ సెంటర్‌లో నూతనంగా నిర్మించిన డైనింగ్ ఏరియా షెడ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై. శ్రీనివాసరావు, లేడీస్ వెల్ఫేర్ సెంటర్ అధ్యక్షురాలు వై. శ్రీదేవితో కలిసి ఆమె షెడ్‌ను ప్రారంభించారు. అనంతరం సింధు ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు సమాజంలో ఎవరికీ తీసిపోరని, వారికి సరైన ప్రోత్సాహం, వృత్తి విద్యా శిక్షణ అందిస్తే అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు డైనింగ్ ఏరియా షెడ్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. దివ్యాంగ పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటూ, వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్న ఉపాధ్యాయులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. పిల్లల సంక్షేమం, సమగ్ర వికాసం కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, సమాజంలోని ప్రతి ఒక్కరూ వీరి ఉన్నతికి బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లేడీస్ వెల్ఫేర్ సెంటర్ ప్రతినిధులు, అభిలాష వొకేషనల్ సెంటర్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిగిలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు..

**- ఆధ్యాత్మిక శోభతో భారీ ర్యాలీ**



**?పరిగి, ఆగస్టు 27**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో మిలాద్-ఉన్-నబీ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. ప్రవక్త అందించిన దివ్య సందేశాలను, ఆయన చూపిన శాంతి మార్గాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని పట్టణంలో భారీ ఆధ్యాత్మిక ర్యాలీని కన్నులపండువగా నిర్వహించారు. స్థానిక చారిత్రక జామే మసీదు నుంచి అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ఈ శోభాయాత్ర ప్రారంభమైంది. పవిత్ర ప్రార్థనలు, భక్తి నినాదాల నడుమ సాగిన ఈ ర్యాలీ కొడంగల్ చౌరస్తా మీదుగా ప్రముఖ అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంది. అక్కడి నుంచి ప్రధాన వీధుల గుండా గాంధీ చౌక్ వరకు అత్యంత ఘనంగా కొనసాగింది. ?ఈ ర్యాలీలో పరిగి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీ పొడవునా ఒకరికొకరు మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ప్రేమానురాగాలను పంచుకున్నారు. శోభాయాత్ర సాగిన ప్రధాన మార్గాలన్నీ భక్తుల రాకతో కిక్కిరిసిపోయాయి. ర్యాలీకి వచ్చే భక్తులు, ప్రజల కోసం నిర్వాహకులు మార్గమంతటా తాగునీరు, మజ్జిగ పంపిణీతో పాటు ప్రత్యేక ఏర్పాట్లను కల్పించారు. ?ర్యాలీ సాగినంత మేరా పట్టణ వీధులన్నీ పండుగ శోభతో మైమరిపించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సద్భావన, ఐక్యత మరియు మానవత్వంతో కూడిన సోదరభావాన్ని పెంపొందించడమే మహమ్మద్ ప్రవక్త జీవిత సందేశమని పేర్కొన్నారు. ప్రవక్త అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమానురాగాలతో మెలగాలని పిలుపునిచ్చారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయినట్లు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన మిలాద్-ఉన్-నబీ వేడుకలు

**- పోలీసుల పటిష్ట బందోబస్తు.. ప్రశాంతంగా ముగిసిన వేడుకలు**



**మెదక్,ఆగస్టు,26,మెదక్ టుడే న్యూస్:**

మెదక్ జిల్లా వ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఘనంగా ముగిశాయి. మెదక్ టౌన్, చేగుంట, శంకరంపేట-ఏ, టేక్మాల్, నార్సింగి, నర్సాపూర్ పట్టణాలతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. వేడుకలు, ప్రార్థనలు, ఊరేగింపుల సందర్భంగా ప్రజల రాకపోకలు, ప్రధాన కూడళ్లు, ప్రార్థనా మందిరాలు, సున్నితమైన ప్రాంతాలు, ఊరేగింపు మార్గాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించారు. ఊరేగింపుల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో నియంత్రణ చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలు, మొబైల్ పెట్రోలింగ్, రూట్ మొబైల్ బృందాల ద్వారా పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, శాంతియుత వాతావరణాన్ని కాపాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రజలకు జిల్లా పోలీసు శాఖ కృతజ్ఞతలు తెలిపింది. పోలీసులకు సహకరించిన మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు, నిర్వాహకులను అధికారులు అభినందించారు. జిల్లాలో అన్ని పండుగలను శాంతియుతంగా, సోదరభావంతో నిర్వహిస్తూ మెదక్ జిల్లా ప్రశాంతతకు ప్రజలు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) పోస్టర్ ఆవిష్కరణ



**మెదక్,ఆగస్టు,26,మెదక్ టుడే న్యూస్:**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశాలపై రూపొందించిన ప్రచార పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ బుధవారం విద్యాశాఖాధికారి .రాజు , అడల్ట్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీమోహన్, విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ రాజు, మెదక్ జిల్లా టాస్ కోఆర్డినేటర్ ఎ.వరప్రసాద్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవకాశాన్ని చదువు మధ్యలో మానేసిన 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థుల కు మరియు యువతి యువకులకు చక్కని అవకాశం కాబట్టి వినియోగించుకోవాలని అన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

**- చేయూత పెన్షన్లపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వం**

**- బహుభాషల్లో ఆడియో, వీడియోలు, పాటల రూపంలో ప్రచారం**

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**



**మెదక్,ఆగస్టు,26,మెదక్ టుడే న్యూస్:**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందని ప్రభుత్వం వెల్లడించింది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేలా రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. అని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ వెల్లడించారు. సామాజిక భద్రత, ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పెన్షన్లు అర్హులైన వర్గాలకు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయన్నారు. అర్హత ఉన్నప్పటికీ సమాచారం లేకపోవడం లేదా దరఖాస్తు చేసుకోకపోవడం వల్ల ఏ ఒక్కరూ ఈ పథకం ప్రయోజనానికి దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను రూపొందించింది. అని వివరించారు. ఈ ప్రచారంలో భాగంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు సెర్ప్ (సిరప్) ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో చేయూత పెన్షన్లపై అవగాహన కల్పించేలా తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఆడియోలు, వీడియోలు, పాటలను రూపొందించి విడుదల చేసిందన్నారు.. స్థానిక ప్రజల భాష, యాస, జీవన విధానానికి దగ్గరగా ఉండేలా రూపొందించిన ఈ ప్రచార సామగ్రి ద్వారా చేయూత పెన్షన్ల అర్హత, దరఖాస్తు ప్రక్రియ, చివరి తేదీ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తోంది. అని కలెక్టర్ వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ అర్హులైన వారందరికీ సమాచారం చేరేలా మీడియా, సామాజిక మాధ్యమాలు, స్థానిక ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సెర్ప్ కోరింది. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామీణ స్థాయి సిబ్బంది కూడా ఈ ప్రచారంలో భాగస్వాములై అర్హులైన వారిని గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించింది. దరఖాస్తు గడువు ఈ నెల 31వ తేదీతో ముగియనున్నందున అర్హత ఉన్న వారు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అర్హత ఉన్న ఒక్క వ్యక్తి కూడా దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోకుండా ప్రజలు, మీడియా, సామాజిక మాధ్యమాల సహకారంతో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ప్రభుత్వం పిలుపునిచ్చింది. అని చెప్పారు.

# యుగయుగాలలో లోక పాలనకై, ధర్మ సంస్థాపనకై విష్ణువు





**యాదాద్రి,హైదరాబాద్,మెదక్ టుడే న్యూస్: ప్రతినిధి.**
యాదాద్రి లక్ష్మి హైగ్రీవ సన్నిధి వేద పాఠశాలలో కొలుఉతిరూన్న టువంటి లక్ష్మి హైగ్రీవా స్వామి వారి వార్షికమైనటివసంతి పంచగా దీక్ష తో ఏక కుండాత్మంగా శ్రీ హైగ్రీవా మహా యాగం జరుగుతుంది శ్రావణ పౌర్ణమి నాడు హైగ్రీవ జయంతి మహోత్సవం మహా గాయత్రీ అమ్మవారి జయంతి మహోత్సవం లను పురస్కరించుకొని చేతుర్వేద పారాయణలు దివ్య ప్రభాందా పురాణ హితీహాస పారాయణసలు మూల మంత్ర ముక్తి మంత్ర జపాలు జరుగుతూ స్వామి వారికీ శత ఘటభిషేకం ముహత్సవము తో ఈ కార్యక్రమం ముగుస్తుంది. ఈ కార్యక్రమం ప్రత్యేకంత విద్యార్థుల నాలుకపైన బీజక్ష రాలు లోకించమనేటటువంటి ఈ క్షేత్రం యొక్క ప్రత్యేకత, ఈ హైగ్రీవా స్వామి వారు సరస్వతి కి ముప్పై మూడు కోట్ల దేవతలకు గురు అవతారంగా అవతరించిన అవతారం ఈ అవతారం విశిష్టం చాలా గొప్పనైనాటువసంటి, చదువు సంస్కారం విద్యా అనుటటువంటి ఈ స్వామి దర్శించటం మాత్రమే కలుగుతాయి, ఈ ఆలయం యాదాద్రి లో యాదాద్రి వంగపల్లి మధ్యలో కొలువైనటువంటి ఉంది. అందరు భక్తులు అందరు విచ్చేసి స్వామి వారి కటాక్షం పొంది భోజనాలు స్వీకరించాలని. కోరారు నల్లందిగేల్ లక్ష్మి నరసింహ చార్యులు వ్యవస్థాపక మహాదాచార్యాలు తెలియజేశారు.
యాదాద్రి (యాదగిరిగుట్ట) సమీపంలో ఉన్న శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయం విద్యకు, జ్ఞానానికి అధిపతి
అయిన హయగ్రీవునికి అంకితం చేయబడింది. ఈ
ఆలయ విశేషాలు మరియు ప్రాముఖ్యత
జ్ఞాన దేవుడు: హిందూ సంప్రదాయంలో లక్ష్మీ హయగ్రీవుడు విష్ణువు యొక్క విజ్ఞాన అవతారం. ఈ స్వామిని ఆరాధిస్తే చదువులో రాణిస్తారని భక్తుల నమ్మకం.
క్షేత్రం ప్రత్యేకత: యాదాద్రి ప్రధాన క్షేత్రానికి చేరువలో, వంగపల్లి వెళ్లే మార్గంలో ఈ ఆలయం ఉంది. ఇక్కడ ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది.
అక్షరాభ్యాసాలు: చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించడానికి ఈ ఆలయం చాలా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా శ్రవణ నక్షత్రం రోజులలో ఇక్కడ విశేష పూజలు జరుగుతాయి.వేద పాఠశాల: ఈ ఆలయ సన్నిధిలో వేద పాఠశాల కూడా కొనసాగుతోంది. ఇక్కడ వేద విద్యను అభ్యసింపజేస్తూ నిత్య పూజలు, గోసేవలు నిర్వహిస్తారు.విశేషం : అనేక అవతారాలను దాల్చాడు. అయితే తన భక్తుల కోసం విష్ణువు దాల్చిన అవతారల్లోకి ఒకటి 'హయగ్రీవావతారం' ప్రముఖమైనది. అన్ని రకాలైన అభ్యాసం మరియు జ్ఞానం ఆయనలో మూలం మరియు అతని నుండి ఉద్భవించాయి. శ్రీ హయగ్రీవుడి అవతారం శ్రీమన్నారాయణుని ఇతర అవతారాలన్నింటిలో అగ్రస్థానం ఇవ్వబడింది. ఈ అవతారం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణతో పాటు సకల మానవాళికి అజ్ఞానమనే అంధకారం నుండి ఖీఇ జ్ఞాజ్యోతుల దిశగా తీసుకువెళుతుంది. హయగ్రీవుడు మానవాళికి జ్ఞానప్రదాతగా కొలవబడుతున్నాడు. ఈ స్వామి దివ్యరూపం కాస్త విచిత్రంగా వుంటుంది.హయము అనగా గుర్రము. హయశీర్షుడు అనగా గుర్రపు తల కలవాడు. తెల్లని తెలుపు మానవ శరీరం, గుర్రం (అశ్వము) యొక్క తల, నాలుగు చేతులు. శంఖము, చక్రము పై రెండు చేతులలో కలిగి యుండును. క్రింది కుడి వ్రేళ్ళు జ్ఞాన ముద్రలో అక్షరమాలను కలిగి ఉంటాయి. ఏడమ చేతిలో పుస్తకము ఉంటుంది. శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల్లో హయగ్రీవ అవతారం ఒకటి. ఈ అవతారంలో స్వామి వేదాలను ఉద్ధరించారు. బి అందువల్ల, వేదాలతోపాటు సమస్తమైన వాఙ్మయానికి, జ్ఞానానికి హయగ్రీవుడు అధిపతి అయ్యాడు. ఈ అవతారంలో స్వామి గుర్రం ముఖం, మానవ శరీరం కలిసిన రూపంలో దర్శనమిస్తాడు. స్వామి వామాంకం మీద లక్ష్మీదేవి ఆసీనురాలై ఉంటుంది. స్వామిది తెల్లటి శరీర ఛాయ. నాలుగు చేతుల్లో శంఖం, చక్రం, చిన్ముద్ర, పుస్తకాలను ధరించి భక్తులను అనుగ్రహిస్తూ ఉంటాడు.
భగవంతుని ఇతర అన్ని అవతారాలలో భగవంతుడు కొన్ని ముఖ్యమైన సత్యాన్ని బోధించడం జరిగింది
అయితే హయగ్రీవ అవతారంలో మాత్రమే సాధకుడు వేదాంత సత్యాలన్నింటినీ పూర్తిగా గ్రహించగలడు. హయవదన
నాటిదని చెబుతారు.అవతారం కృతయుగమంది ఋషులు జ్ఞానాన్నియుగయుగాలుగా, చాలామరియు ఆధ్యాత్మిక పరిపూర్ణతను పొందడానికి భగవంతునియొక్క ఈ రూపాన్ని ధ్యానించారు అని మన పురాణాలలోవుంది.భాద్రపదనెలలో వచ్చే శ్రావణ పూర్ణిమ హయగ్రీవ స్వామి అవతరించిన రోజుగా మన పురాణాలలో చెప్పబడింది. ఉన్నత చదువు, లౌకిక విషయాలను అధ్యయనం ప్రారంభించినప్పుడు హయగ్రీవ స్వామిని తప్పక పూజించాలి. విద్యార్థులు హయగ్రీవ స్వామిని ప్రతి రోజు ద్యానించాలి. ఆ స్వామి యొక్క ధ్యాన శ్లోకం ఈ విధంగా వుంది.
"జ్ఞానానంద మయం దేవం నిర్మల స్పటికాకృతిమ్।
ఆధారాం సర్వవిద్యానాం హయగ్రీవ ముపాస్మహే ॥
జ్ఞానం, ఆనందం, మూర్తీభవించిన దైవస్వరూపం హయగ్రీవుడు. నిర్మలమైన స్పటికాకృతి కలిగి సర్వవిద్యలకు ఆధారభూతమైన విద్యాధిదేవత హయగ్రీవునకు నమస్కారరం. హయగ్రీవుడిని పూజించిన భక్తులకు విద్యనేఈ శ్లోకం వాస్తవానికి పంచరాత్ర ఆగమాలకు చెందినది కానీ ఇప్పుడు 13వ శతాబ్దానికి చెందిన కవి-తత్వవేత్త వేదాంత దేశిక యొక్క హయగ్రీవ స్తోత్రానికి ఉపసర్గగా ఉంది అని వివిధ గ్రంధాల ద్వారా తెలుస్తోంది.హయగ్రీవ అవతారం గురించి పలు పురాణ కథలు ప్రచారంలో వున్నాయి. మొదటిది :మధుకైటభులనే రాక్షసులు వేదాలను అపహరించి, పాతాళంలో దాచి పెడతారు. వేదాలు లేనిదే సృష్టికార్యం చేయలేనని బ్రహ్మదేవుడు విష్ణుమూర్తికి విన్నవించుకుంటాడు. వెంటనే, శ్రీమహావిష్ణువు హయగ్రీవ అవతారంలో పాతాళానికి వేదాలను రక్షించి, చేరి, మధుకైటబ ఁలను వధించి, బ్రహ్మదేవుడికి తిరిగి అప్పగిస్తాడు.ఇంకొక కథలో దానవులతో యుద్ధం చేసి అలసిన విష్ణువు అల్లెతాడు (నారితాడు) గడ్డం కింద ఉంచుకొని నిద్రపోతుంటాడు. దేవతల కోరిక మేరకు, శివుడు భ్రమర రూపం ధరించి, అల్లెతాటిని కొరుకుతాడు. చివాలున తెగిన రూపం ధరించి, అల్లెతాటిని కొరుకుతాడు. చివాలున తెగిన అల్లెతాటి వేగానికి విష్ణువు శిరస్సు శరీరం నుంచి వేరుపడుతుంది. విచారించిన దేవతలు, గుర్రపు తల తీసుకువచ్చి, విష్ణువుకు అతికించి, ఆయనను పునర్జీవితుడిని చేస్తారు.మరొక కథలో పూర్వం గుర్రపు తల ఉన్న ఓ రాక్షసుడు ఉండేవాడు. తనలాగే గుర్రపు తల ఉన్న వ్యక్తి చేతిలోనే తనకు మరణం ఉండాలన్న వరం ఆ రాక్షసునికి ఉంది. దాంతో అతన్ని సంహరించేందుకు విష్ణుమూర్తి హయగ్రీవ అవతారాన్ని ఎత్తినట్లు తెలుస్తుంది. హయగ్రీవుని ఆరాధించడం వలన జ్ఞానము, విజయం లభిస్తాయన్నది పెద్దల మాట.హయగ్రీవుడు సకల దేవతాస్వరూపం అని కూడా వేదాలు చెబుతున్నాయి. ఆ స్వామి కృప వలనే ఈ లోకానికి లలితా సహస్రనామం, దుర్గా త్రిశతి మొదలైన శ్లోక సంపుటి అందాయి.సాక్షాత్తు హయగ్రీవస్వామి అగస్త్య మహర్షికి శక్తి ఉపాసనా రహస్యాలను బోధించినట్లు బ్రహ్మాండ పురాణంలో ఉంది. ఆధ్యాత్మిక ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందిన లలితా సహస్రనామాలు హయగ్రీవుడి వల్లే లోకంలో వ్యాప్తిచెందాయి.

# ఆగస్టు 27న అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామ, వార్డు సభలు

**- ఓటరు జాబితాలో పేర్లు, వివరాలను సరిచూసుకోవాలి**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్,ఆగస్టు,26,మెదక్ టుడే న్యూస్:**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఆగస్టు 27న జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో గ్రామసభలు, వార్డుసభలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈసభల్లో సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారులు తమ పరిధిలోని ఓటరు జాబితాలను ప్రజల సమక్షంలో చదివి వినిపిస్తారని పేర్కొన్నారు. ఓటర్లు తమ పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకునేందుకు అవకాశం కల్పిస్తారని తెలిపారు.అర్హులైన పౌరులు ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు దరఖాస్తు నమూనా--6, పేరు తొలగింపు లేదా అభ్యంతరాల కోసం నమూనా--7, వివరాల సవరణ కోసం నమూనా--8ను వినియోగించుకోవాలని సూచించారు.ఆచూకీ లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన, మరణించిన, రెండు చోట్ల నమోదైన ఓటర్ల జాబితాలను కూడా గ్రామ, వార్డు సభల్లో ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అందులో ఏవైనా తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే తగిన ఆధారాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ జాబితాలతోపాటు అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్ల వివరాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందుబాటులో ఉంచి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించనున్నట్లు వెల్లడించారు.అసంగత వివరాలు ఉన్న, గత ఓటరు జాబితాతో అనుసంధానం కాని ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత పోలింగ్ కేంద్ర స్థాయి అధికారి ద్వారా ఓటరుకు లేదా వారి కుటుంబ సభ్యులకు నోటీసులు అందజేస్తారని పేర్కొన్నారు. నోటీసులో తెలిపిన తేదీ, సమయం, ప్రదేశంలో ఓటరు స్వయంగా విచారణకు హాజరై అవసరమైన అసలు ధ్రువపత్రాలను చూపించాలని సూచించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు సమీప గ్రామ పంచాయతీ భవనం లేదా వార్డు కార్యాలయంలో విచారణలు నిర్వహించనున్నట్లు తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల నమోదు అధికారి లేదా సహాయ ఎన్నికల నమోదు అధికారి ఎదుట హాజరై ధ్రువపత్రాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. భారత ఎన్నికల సంఘం ఓటర్ల సేవల అంతర్జాల వేదిక ద్వారా కూడా సంబంధిత పత్రాలను ముందుగానే జతచేయవచ్చని తెలిపారు.2026 అక్టోబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. 1987 జూలై 1కి ముందు జన్మించిన వారు ఎన్నికల సంఘం గుర్తించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి సమర్పించాలని పేర్కొన్నారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లి లేదా తండ్రికి సంబంధించిన ధ్రువపత్రాల్లో ఏదైనా ఒకటి అందజేయాలని తెలిపారు. 2004 డిసెంబర్ 2 తరువాత జన్మించిన వారు తమ ధ్రువపత్రంతోపాటు తల్లిదండ్రులిద్దరి ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు.శాశ్వత నివాస, అటవీ హక్కులు, కుల, జనన ధ్రువపత్రాలు, కుటుంబ నమోదుపత్రం, ప్రభుత్వ భూమి లేదా గృహ కేటాయింపు పత్రం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు, పదో తరగతి లేదా ఇతర విద్యార్హత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ గుర్తింపు కార్డు, పింఛను చెల్లింపు ఆదేశ పత్రం, జాతీయ పౌరుల నమోదుపత్రంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయాలు, జీవిత బీమా సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారని పేర్కొన్నారు.2002 ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాతో వివరాలు సక్రమంగా అనుసంధానమైన ఓటర్లు అదనపు ధ్రువపత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు. ఆగస్టు 10లోగా గణన పత్రాన్ని సమర్పించని వారు దావాలు, అభ్యంతరాల స్వీకరణ కాలంలో దరఖాస్తు నమూనా--6తోపాటు నిర్ణీత ప్రకటన పత్రాన్ని అందజేయవచ్చని పేర్కొన్నారు.ప్రజలు ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, ఇతర వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని కలెక్టర్ కోరారు. పేరు నమోదు కాకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా సవరణకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియపై సందేహాలు లేదా సమస్యలు ఉంటే దూరవాణి సంప్రదింపుల నమోదు సేవ, జాతీయ ఓటరు సేవల ఫిర్యాదుల అంతర్జాల వేదిక ద్వారా లేదా 1950 ఉచిత సహాయ సంఖ్యను సంప్రదించి నివృత్తి చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.

## పరిగి పట్టణ పరిశుభ్రతే ధ్యేయం..

**- మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్**



**పరిగి, ఆగస్టు 27** మున్సిపాలిటీ పరిధిలో ఈ రోజు తెల్లవారుజామున మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత వెంకటేష్ మార్నింగ్ విజిట్ నిర్వహించారు. ?ముందుగా మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల హాజరును స్వయంగా పరిశీలించిన ఆమె, పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు. వర్షాకాలం దృష్ట్యా రోడ్లపై చెత్త, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తొలగించాలని, డ్రైనేజీలు శుభ్రం చేసి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా జరగాలని సూచిస్తూ, ప్రజలు కూడా చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ వాహనాల్లోనే వేసి సహకరించాలని కోరారు. ?అలాగే వర్షాల నేపథ్యంలో ప్రజలకు నిత్యావసర వస్తువులు సరిగ్గా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పరిగి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడమే ధ్యేయంగా సిబ్బంది పట్టుదలతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న - కొప్పుల మహేష్ రెడ్డి





**దోమ, ఆగస్టు 27 (**
వికారాబాద్ జిల్లా దోమ మండలం గుండాల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మరియు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని, గ్రామస్తులతో పార్టీ నాయకులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ?ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... "గుండాల్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం ఎంతో పవిత్రంగా జరిగింది. గ్రామంలో నూతన ఆలయ నిర్మాణం జరగడం, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఊరి ప్రజలందరూ ఐక్యంగా పాల్గొనడం ఎంతో సంతోషకరం. స్వామి వారి దివ్య ఆశీస్సులు గుండాల్ గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, అందరూ ఆయురా రోగ్యాలతో, ఐశ్వర్యంతో తులతూగాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆధ్యాత్మిక భావన ఎంతగానో తోడ్పడుతుంది," అని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జై భీమ్ నగర్ కమిటీ హాల్ నిర్మాణంకు 20000వేల ఆర్థిక సహాయం అందచేసిన బిఆర్ ఎస్ యువ నాయకులు కట్ట సుందర్ బాబు,



**కుత్బుల్లాపూర్ : ఆగస్టు 26**
జై బీమ్ నగర్ కమిటీ హల్ నిర్మాణం కొరకు బి ఆర్ ఎస్ రాష్ట్ర యువనాయకులు కట్ట సుందర్ ను అధ్యక్షులు భాస్కర్ మరియు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు కట్ట సుందర్ జై భీమ్ నగర్ లో నిర్మాణంలో ఉన్న కమిటీ హాల్ పనులను పర్యవేక్షించి కమిటీ హాల్ నిర్మాణం కొరకు 20,000 ఇరవై వేల రూపాయలు నగదును కమిటీ సభ్యులకు అందజేసారు , కాలనీల అభివృద్ధి కోసం తన వంతు సహాయసహకారాలు ఎల్లపుడు ఉంటాయని తెలియజేయడం జరిగింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..